క్లుప్తంగా

బాధితుడికి పరామర్శ

నిడమనూరు : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మేరెడ్డి వెంకట్రాహుల్‌ను డీఎస్పీ నూకల వేణు గోపాల్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. వెంకట్రాహుల్ మృత్యుమూర్తి మేరెడ్డి ఛాయాదేవి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. బీఆర్ఎస్ నాయకుడు కట్టె బోయిన గుర్వయ్యతో కలిసి మేరెడ్డి చాయాదేవి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మేరెడ్డి వెంకట్రాహుల్, గండికోట యాదగిరి పాల్గొన్నారు.

డీసీఎం డ్రైవర్ల కార్యవర్గం ఎన్నిక

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ పట్టణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ డీసీఎం డ్రైవర్ల సంఘం నూతన కార్యవర్గాన్ని స్థానిక సంఘం కార్యాలయంలో సోమవారం ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా నాగటి జోసఫ్, ఉపాధ్యక్షులుగా గండమళ్ల సహదేవ్, ఎస్‌కె వహీద్, ప్రధాన కార్యదర్శిగా జాల మారయ్య, సహాయ కార్యదర్శిగా జాకటి శివ, కొరటికల్ రవి, కోశాధికారిగా అనంతుల రాజేష్‌లు ఎన్నికయ్యారు.

దరఖాస్తుల ఆహ్వానం

హాలియా : తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టీఓఎస్ఎస్) ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుండా కృష్ణమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో అడ్మిషన్లు పొందడానికి ఈనెల 10వ తేదీ నుంచి ఆగస్టు నెల 10వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు. పూర్తి వివరాల కోసం 9010750686ను సంప్రదించాలని కోరారు.

భూములు లాక్కోవడం తగదు

మిర్యాలగూడ అర్బన్ : గ్రామ పంచాయతీ భవన నిర్మాణం పేరుతో భూములను లాక్కోవడం తగదని మిర్యాలగూడ మండలం జంకు తండా ప్రజలు అన్నారు. సోమవారం గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం సర్వే చేసేందుకు గ్రామానికి వెళ్లిన సర్వేయర్, తహసీల్దార్, ఆర్ఐ తో పాటు పోలీసులను సైతం అడ్డుకున్నారు. ఒక వైపు ప్రభుత్వం 59జీఓ ప్రకారం భూములను పట్టాలు ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే కొందరు అధికారులు అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే భూములు తీసుకోవాలనే ఆలోచనలు మానుకోవాలని లేకుంటే ఆందోళనలు తీవ్రం చేస్తామని హెచ్చరించారు.

పఠనా సామర్థ్యాన్ని పెంపొందించాలి

పెద్దఅడిశర్లపల్లి : విద్యార్థుల్లో పఠనోత్సవ సామర్థ్యాన్ని పెంపొందించాలని ఎంఈఓ తరి రాము అన్నారు. సోమవారం మండలంలోని గుడిపల్లి ప్రాథమిక పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా విద్యార్థుల పఠనోత్సవ సామర్థ్యాన్ని పరీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో అభ్యసనా సామర్థ్యాలు పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థుల ఉన్నారు.

తాళ్లవీరప్పగూడెం కాంగ్రెస్ అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలోని తాళ్లవీరప్పగూడెం గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడిగా బత్తిన వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. ఈమేరకు సోమవారం ఆయనకు డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్ నియామకపత్రాన్ని అందజేసి మాట్లాడారు. తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయికింది చిన్నకోటయ్యగౌడ్, గోపాల్‌దాసు, వసంత్, విజయ్, కేశవులు, సద్దాం, రామారావు, సైదులు, పోలు, చంద్రం పాల్గొన్నారు.

వైద్యరంగానికి పెద్దపీట

పెద్దవూర : బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో వైద్యరంగానికి పెద్దపీట వేస్తు ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధన్యతనిస్తుందని ఎంపీపీ చెన్ను అనురాధసుందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ఆశాలు, వైద్య సిబ్బంది సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం మండలంలోని 68 మంది ఆశాలు, 13 మంది ఏఎన్‌ఎంలకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన చీరలను అందించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి నగేష్, నాయకులు చెన్ను సుందర్‌రెడ్డి, వైద్యసిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా యాదగిరిగౌడ్

పెద్దవూర : కాంగ్రెస్ పార్టీ పెద్దవూర మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన పబ్బు యాదగిరిగౌడ్ ఎన్నికయ్యారు. పార్టీలో చురుకుగా పనిచేయడంతో పాటు యువతను ప్రోత్సహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తుండటంతో అతడిని వరుసగా రెండోసారి మండల అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా పబ్బు యాదగిరిగౌడ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ లింగారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, రాష్ట్ర నాయకులు రఘువీర్‌రెడ్డి, జైవీర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మిర్యాలగూడ : ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు



హాలియాలో ఎంఈఓ బాలునాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

మిర్యాలగూడ : రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల డ్రాపౌట్స్‌ను తగ్గించాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. కాని ప్రభుత్వం కనీసం వేతనాలు చెల్లించకపోవడంతో మధ్యాహ్న భోజన కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రోజుకు కనీస వేతనం రూ.600 అందించాలని, గ్యాస్ సిలిండర్, వంట పాత్రలు, కోడిగుట్లు, సరుకులు ప్రభుత్వమే అందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బంటు రాజేశ్వరి, జెర్రిపోతుల విజయలక్ష్మీ, వెంకన్న, వెంకమ్మ, సరళ, రాధా, రాములమ్మ, పున్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

దామరచర్లలో..

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి దయానంద్, మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా అధ్యక్షురాలు కరీమున్నీసాలు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యల సాధనకై ఈనెల 11, 12తేదీల్లో నల్లగొండలో తలపెట్టే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సైదమ్మ, శాంతమ్మ, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

గుర్రంపోడు : తమ సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండలకేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా చేపట్టారు. తమకు పెంచిన గౌరవ వేతనం చెల్లించాలని, ప్రతి నెలా బిల్లులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నభోజన కార్మికుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేడి సైదులు, నాయకులు రేపాక నాగయ్య, రాములమ్మ, లక్ష్మమ్మ, పద్మ, శేషమ్మ పాల్గొన్నారు.

హాలియా : మధ్యాహ్న భోజన కార్మికులు 20ఏళ్లుగా చారెడు జీతం బారెడు కష్టంతో పని చేస్తున్నారని తక్షణమే కార్మికులకు రూ. 26వేల వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన టోకెన్ సమ్మెలో భాగంగా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం మండల విద్యాధికారి బాలునాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన సంఘం జిల్లా నాయకులు లక్ష్మమ్మ, అలివేలు, వెంకటమ్మ, మట్టమ్మ, నారమ్మ, ఇద్దమ్మ, లక్ష్మమ్మ, గౌస్య తదితరులు ఉన్నారు.

రాములు నాయక్ సేవలు మరువలేనివి



తిరుమలగిరి : గట్టుమీదితండాలో రాములు నాయక్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న జానారెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): కాంగ్రెస్ పార్టీకి రాములు నాయక్ చేసిన సేవలు మరువలేనివని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. మండలంలోని గట్టుమీది తండా దివంగత సర్పంచ్ సభావత్ రాములు నాయక్ ప్రథమ వర్థంతిని సోమవారం మండలంలోని గట్టుమీదితండాలో నిర్వహించారు .ఈ సందర్భంగా తండాలో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని జానారెడ్డి ఆవిష్కరించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ రాములు నాయక్ గత ముప్పై ఏళ్లు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని, ప్రతి ఎన్నికల్లో పార్టీకి సైనికుడిగా పనిచేసి పార్టీ గెలుపులో కీలక ప్రాత పోషించే వారని గుర్తు చేశారు. రాములు నాయక్‌ను ఆదర్శంగా తీసుకొని తన కుమారుడు రాజకీయాల్లో రాణించడం సంతోషకరమని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడే వారికి పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రమావత్ శంకర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, త్రిపురారం ఎంపీపీ అనుముల పాండరమ్మ, యాదగిరి రెడ్డి, బుచ్చిరెడ్డి, లాలు నాయక్, ముని నాయక్, అంజి, నారాయణరెడ్డి, బాలునాయక్,సాయి పాల్గొన్నారు.

నిందితుడికి నాన్‌బెయిలబుల్ వారెంట్

మిర్యాలగూడ అర్బన్ : ఓ కేసులో ఏ4 నిందితుడిగా ఉన్న వ్యక్తి న్యాయమూర్తి ఎదుట హాజరు కాకపోవడంతో అతడిపై నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ అయిందని వన్‌టౌన్ సీఐ రాఘవేందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2019లో గుంజూరు జిల్లా గర్వపాలెంకు కు చెందిన పాలవేణుపై వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా సదరు వ్యక్తి ఏ4గా ఉన్నాడని ఆ కేసులో న్యాయమూర్తి ఎదుట హాజరు కాకపోవడంతో అతడిపై వారెంట్ ఇష్యూ అయిందని, అతడి ఆచూకీ తెలిసిన వారు 8712670149 సమాచారం అందించాలన్నారు.

పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరిక



బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భగత్

హాలియా : తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. నిడమనూరు మండలంలోని నారాయణపురం, మాచనపల్లి గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నోముల భగత్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భగత్ పార్టీలో చేరిన వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే నోముల భగత్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, మాడుగులపల్లి మండల నాయకులు పగిళ్ల సైదులు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ పిచ్చిరెడ్డి, ధర్మాపురం, కన్నెకల్, నారాయణపురం సర్పంచ్‌లు యాదగిరిరెడ్డి, వెంకన్న గౌడ్, అనితవెంకన్న, మాజీ సర్పంచ్ దాకయ్య, నాయకులు వెంకన్న, జాన్‌కుమార్, సైదులు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె ఆగదు



మిర్యాలగూడ అర్బన్ : సమ్మెకు మద్దతు తెలుపుతున్న వామపక్ష పార్టీల నాయకులు



నిడమనూరులో ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు

త్రిపురారం : గ్రామాల్లో పంచాయతీ కార్మికులు ఏదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేంత వరకు ఉద్యమం ఆపేదిలేదని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పోలె సాంబయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన ధర్నా ఐదో రోజు కొనసాగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేవోజు సురేష్, ముత్తమ్మ, హుస్సేనమ్మ, శ్రీను,శ్రీకాంత్, నాగరాజు, ప్రహల్లధ, అంజయ్య, సైదులు పాల్గొన్నారు.

వేములపల్లి : గ్రామ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారిని ఆదుకోవాలని ఎంపీపీ పుట్టల సునీతకృపయ్య ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆమె మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి, నాయకులు రవీందర్‌రెడ్డి, నాగవెల్లి మధు, పుట్టల శ్రీను, ఎస్‌కె.హాజీ, రామచంద్రు, వెంకటేశ్వర్లు, అబ్రహాం పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : గ్రామ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో పంచాయతీ కార్మికులు చేపడుతున్న సమ్మె సోమవారం కూడా కొనసాగింది. ఈ సమ్మెకు జన సేన సంఘీ భావం ప్రకటించింది. ఈ కార్యక్రమంలో జన సేన నాయకులు మాచర్ల నాగరాజు, కనకయ్య, జానీపాష, భార్గవ్ పాల్గన్నారు.

మిర్యాలగూడ అర్బన్ : ఐదు రోజులుగా తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సోమవారం సీపీఎం, సీపీఐ, ఎంసీపీఐయూ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, సీపీ జిల్లా కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి వస్కుల మట్టయ్య, వీరయ్య, మహేష్, జాని, మట్టయ్య, కోటయ్య, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

నిడమనూరు : గ్రామపంచాయతీ కార్మకులు సమ్మెలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. సోమవారం వారి సమ్మె ఐదో రోజుకు చేరింది. కోటేశ్వర రావు, ఉపాధ్యక్షుడు సత్యనారాణ, కోశాధికారి విజయ్, సభ్యులు కృష్ణ, శ్రీను, నరసింహ, రామలింగయ్య, శివ, అశోక్,సైదమ్మ, వెంకటమ్మ, భాగ్యమ్మ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : డిమాండ్ల పరిష్కారం కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమె సోమవారం ఐదో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా సమ్మెకు ఏఐటీయూసీ, సీపీఐ నాయకులు మద్దతు తెలిపగా మండల కేంద్రంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ ఈ కార్యక్రమంలో ఆర్.సోమ్లా నాయక్, పాల్గొన్నారు.

దేవరకొండ : పంచాయతీ కార్మిలకు కనీస వేతనాలు అమలు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి కుంభం జయరాములు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మెకు ఆయన హాజరై మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో ఏసోబు, పుల్లయ్య, దానయ్య, కొండల్, ఏడుకొండల్, శివకుమార్, నాగయ్య, శివశంకరాచారి తదితరులున్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): గ్రామపంచాయితీ కార్మికులను ప్రభుత్వం పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ. 19,500 ఇవ్వాలని పంచాయతీ కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ ఆలీపాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికలు సమస్యలను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం ఐదోరోజుకు చేరుకుంది. ఈ కార్యకక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు రంగారెడ్డి, సంఘం నాయకులు వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సైదులు, నవీన్. ముత్తయ్య, మంగమ్మ, అచ్చిరెడ్డి పాల్గొన్నారు.

పెద్దవూర : రాష్ట్రంలో బీఎస్పీ అధికారంలోకి రాగానే పంచాయతీ కార్మికులందరిని పర్మినెంట్ చేస్తామని ఆపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బత్తుల ప్రసాద్, ముత్యాలు, నాయకులు సత్యనారాయణ, శేఖర్, రవికుమార్, వెంకన్న, కార్మికులు మల్లారెడ్డి, ప్రాల్గొన్నారు.

రైతుల ఆర్థికాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి



రైతులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకుంటున్న గోలి మధుసూదన్

త్రిపురారం : రైతుల ఆర్థికాభివృద్ధి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కృషి చేస్తుందని బీజేపీ జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోలి మదుసూదన్ అన్నారు. సోమవారం మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రం కంపాసాగర్‌ను మండల బీజేపీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం కంపాసాగర్‌లో వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు అందిస్తున్న సేవలను కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాసరావును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు మధుసూదన్ మాట్లాడారు. .. రైతులు చిరుధాన్యాల సాగు చేపట్టే విధంగా గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు. రైతులు వ్యవసాయంలో వివిధ పంటల సాగులో వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు సూచనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ కటకం మల్లిఖార్జున్, మండల అధ్యక్షుడు నర్సింగ్ యాదగిరి, జిల్లా కార్యదర్శి ఏడ్ల రమేష్, కట్టా సుధాకర్ రెడ్డి, మెరుగు బిక్షపతి, సమర్థపు నర్సింహ, చొల్లేటి నవ్య, మేకల రామకృష్ణ, గవడికోట గోపి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏకు ఆర్థికసాయం

డిండి : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్ఏగా పని చేస్తున్న డిండి పట్టణానికి చెందిన పోలం శేఖర్ ఈనెల 4న రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో అప్పటి నుంచి నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ శివారులోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. శేఖర్‌ది నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చుల నిమిత్తం డిండి ప్రజలు, రాష్ట్ర రెవెన్యూ సంఘం, వీఆర్ఏ సంఘం, వీఆర్ఏ జేఏసీ నల్లగొండ, ప్రొబేషనరీ తహసీల్దార్ ద్వారా సేకరించిన రూ. 1.50వేల ఆర్థిక సాయంగా శేఖర్ తల్లి నారమ్మకు సోమవారం తహసీల్దార్ చంద్రశేఖర్ అందజేశారు. . ఈ సందర్భంగా పెద్ద మొత్తంలో వీఆర్ఏకు ఆర్థిక సాయాన్ని అందిచడంపై పలువురు ప్రజలు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ.శ్యామ్ నాయక్, జిల్లా వీఆర్ఏ జేఏసీ చెర్మన్ యదగిరి, కో చెర్మన్ వెంకన్న, ప్రధానకార్యదర్శి లతీఫ్, ప్రసాద్, వెంకటయ్య, జనార్దన్, శ్రీను, మనోహర్, పెద్దయ్య, శ్రీరాములు, రామస్వామి, కవిత పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు జిల్లా జట్ల ఎంపిక

మిర్యాలగూడ టౌన్ : హైదరాబాద్‌లో వచ్చే నెలలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ అండర్ -13 బాలికల జిల్లా జట్లను సోమవారం పట్టణంలోని క్లీయో స్పోర్ట్స్ స్టేడియంలో ఎంపిక చేసినట్లు బ్యాడ్మింటన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి తోట రంగారావు, జిల్లా కోచ్ మారబోయిన రామకృష్ణా తెలిపారు. జిల్లా నుంచి ఎంపికైన బాలుర జట్టు నుంచి టి.అక్షిత్‌రెడ్డి, జి.దీపక్‌నాయుడు, బాలికల జట్టు నుంచి సీహెచ్ యశశ్విని, ఎం.మోక్షాలు ఎంపికైనట్లు వారు తెలిపారు. జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను మిర్యాలగూడ బ్యాడ్మింటన్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ అంజయ్య, అధ్యక్షులు నవీన్‌లు ప్రత్యేకంగా అభినందించి సర్టిఫికేట్లు పంపిణీ చేశారు.

బీఆర్ఎస్ పార్టీకి నష్టం లేదు

పెద్దవూర : ఇతర పార్టీల నుంచి వచ్చిన వారు తిరిగి వాళ్ల సొంత పార్టీలోకి వెళ్లినంత మాత్రాన మండలంలో బీఆర్ఎస్ పార్టీకి వచ్చిన నష్టం ఏమీ లేదని పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జటావత్ రవినాయక్‌లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలోని తుంగతుర్తి ఎంపీటీసీ జటావత్ జ్యోతికృష్ణ బీఆర్ఎస్ పార్టీలో గెలిచిన వ్యక్తి కాదని, కాంగ్రెస్ పార్టీలో గెలిచి అతడి స్వప్రయోజనాల కోసం బీఆర్ఎస్ పార్టీలో చేరారని, అలాంటి వ్యక్తి పోతే తమకు నష్టం ఏంటన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మునిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీకర్‌నాయక్, సర్పంచ్ నరాల కొండయ్య, నాయకులు ఎం.శివాజీనాయక్, కిషన్ నాయక్, రవినాయక్, దామోదర్‌రెడ్డి, పాల్గొన్నారు.

విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి



దేవరకొండ : మాట్లాడుతున్న వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు

హాలియా : విద్యా రంగ సమస్యల పరిష్కారానికై మంగళవారం చేపట్టనున్న పాఠశాలలు, కళాశాలల రాష్ట్రవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ శోభన్‌బాబు, ఎస్ఎఫ్ఐ సాగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కోరే రమేష్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అనుముల మండల కమిటీ సభ్యులు చందు, నాగరాజు, నరేష్, ఏఐఎస్ఎఫ్ కమిటీ సభ్యులు సాయి, గణేష్, దత్తు దత్తు తదితరులు పాల్గొన్నారు. .

మిర్యాలగూడ అర్బన్ : ఈ నెల 12న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం నిర్వహించిన విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ సమావేశంలో ఏఐఎస్‌బీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరంగి రాము, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర సైదానాయక్, ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరన్న, సమద్, ఆకాష్, మహోహర్, రమేష్, నజీర్, ప్రవీణ్, సతీష్ తదితరులున్నారు.

చింతపల్లి : విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 12న ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, వామపక్షాల ఆధ్వర్యంలో చేపట్టే విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని దేవరకొండ డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శంషొద్దీన్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్, ప్రకాశ్, జావెద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

12న విద్యా సంస్థల బంద్

దేవరకొండ : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు ఈనెల 12న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం దేవరకొండలోని పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో నిర్వహించిన వామపక్ష విద్యార్థి సంఘాల నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు వలమల ఆంజనేయులు, నూనె సురేష్, , బొడ్డుపల్లి అర్జున్, సిద్ధార్థ్,బుడిగ వెంకటేశ్, శ్రీకాంత్, ఉప్పునూతల ఆంజనేయులు, ఉడుతల కౌశిక్, దర్శనం సతీష్ పాల్గొన్నారు.

డిండి : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రేపు నిర్వహించే పాఠశాల, కళాశాలల బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు సురగి వినయ్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మట్లాడారు. ఈ సమావేశంలో అబ్దుల్ రియాజ్, వెంకటేష్, రాహుల్, మధు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలి



ఇంకుడుగుంత మార్కింగ్‌ను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

మిర్యాలగూడ టౌన్ : గ్రామ పంచాయతీల్లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా ఇంటింటి సర్వేను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని గ్రామ కార్యదర్శులను ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి ఆదేశించారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ కార్యదర్శుల సమావేశంతో పాటు యాద్గార్‌పల్లి గ్రామంలో ఇంకుడుగుంత నిర్మాణానికి మార్కింగ్ హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు, యాద్గార్‌పల్లి పాఠశాల్లో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకు అదే విధంగా ప్రతి గ్రామంలో హరితహారం కింద మొక్కలను నాటి వాటిని పర్యవేక్షించాల్సిన బాధ్యత కూడా వారిపైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డి. యాదమ్మ, ఎంపీటీసీ అప్పనబోయిన వెంకటమ్మ, ఎంపీఓ వీరారెడ్డి, ఏపీబీఓ కళావతి, సీనియన్ అసిస్టెంట్ బరద్వాజ్, , జూనియర్ అసిస్టెంట్ పోషయ్య, టైపిస్ట్ ఫిరోజ్, టీఏలు రేణుక, సౌజన్య, రాజేశ్వరీ, అండాలు, పురుషోత్తంలు ఉన్నారు.

విధులను బహిష్కరించిన న్యాయవాదులు



సమావేశంలో పాల్గొన్న న్యాయవాదులు

మిర్యాలగూడ టౌన్ : హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్ కార్యాలయంపై గూడూరు పోలీస్‌లు దాడి చేయడాన్ని ఖండిస్తూ సోమవారం మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులను బహిష్కరించారు. అనంతరం బార్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షులు కంభం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదులకు ఎలాంటి రక్షణ లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వం తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సభ్యులు పవన్‌కుమార్, వెంకన్నలతో పాటు జూనియర్, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నిడమనూరు : ఇటీవల మృతి చెందిన ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ బొర్ర మోష కుటుంబ సభ్యులను సోమవారం ఎన్ఆర్ఐ, బీఆర్ఎస్ నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ పరామర్శించి, వారికి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మోష చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొజ్జ పరిశలాజర్, పీఏసీఎస్ డైరెక్టర్ జానయ్య గౌడ్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చిన్న, బీఆర్ఎస్ నాయకులు తిరుతపయ్య, రవి ఉన్నారు.

సేవా దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

మాడుగులపల్లి : సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని పెంపొందించుకోవాలని జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మోసిన్ అలీ, మాడుగులపల్లి ఎంఈఓ బాలాజీ నాయక్ అన్నారు. మండలంలోని ఆగమోత్కూరు ప్రాథమిక పాఠశాలలోని 110 మంది విద్యార్థులకు పాఠశాల హెచ్ఎం వెంకట్‌రెడ్డి తన సొంతంగా రూ.35 వేల విలువైన బూట్లు, సాక్సలను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ దాతల సహకారంతో విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి వసతులు కల్పించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి లక్ష్మణ్‌నాయక్, సర్పంచి అబ్దుల్, పాఠశాల హెచ్ఎం కె.వెంకట్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ మాధవిశ్రీనివాస్, మహబూబ్‌అలీ పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులను అడ్డుకున్న గ్రామస్తులు



నిర్మాణ పనులను అడ్డుకుంటున్న గ్రామస్తులు

చింతపల్లి : మండల పరిధిలోని మూడు జిల్లాల కూడలి మాల్ వెంకటేశ్వరనగర్‌లో రూ.5కోట్లతో చేపడుతున్న డ్రెయినేజీ పనుల్లో కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో సోమవారం గ్రామస్తులు పనులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడారు. మాల్ వెంకటేశ్వరనగర్ ప్రధాన కూలిలో హైదరబాద్-నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారికి ఇరువైపుల ఏర్పాటు చేస్తున్న డ్రెయినేజీల నిర్మాణంలో అధికారుల పర్యవేక్షణ లేకపోగా నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పనులు నిర్వహిస్తున్నారని వాపోయారు. ఈ విషయమై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. డ్రెయినేజీ నిర్మాణంతో పాటు పక్కనే షెటర్‌లో మురుగు నీరు పోయేందుకు కూడా కనెక్షన్లు తొలగిస్తున్నారని, కేవలం వర్షపు నీరు మాత్రమే ఈ డ్రైనేజీలో ప్రవహించేలా డ్రైనేజి నిర్మాణం జరుగుతుందని వాపోయారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండూరు శ్రీదేవి, వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నోట్‌బుక్స్, పెన్నుల పంపిణీ

పెద్దవూర : మండలంలోని చలకుర్తి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఎస్జీటీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న అప్పన్న విద్యార్థులకు రూ.5వేల విలువైన నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం జార్జి,పాఠశాల హెచ్ఎం టీ.లక్ష్మీప్రభ, ఉపాధ్యాయులు నజీర్, సంతు పాల్గొన్నారు.

లక్ష్మణ్‌రావుకు నివాళి

పెద్దఅడిశర్లపల్లి : పెద్దఅడిశర్లపల్లి మండల మాజీ ఎంపీపీ లక్ష్మణ్‌రావు 17వ వర్ధంతి వేడుకలను సోమవారం మండలంలోని కోదండాపురం గ్రామంలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీరమణ, వెంకటేశ్వర్‌రెడ్డి, అంజిరెడ్డి, పర్వతరెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.